క్లుప్తంగా

నేడు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటన

ఆత్మకూరు(ఎం): రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బుధవారం ఆత్మకూరు(ఎం) మండలంలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మోదుగుకుంటలో గ్రామ పంచాయతీ భవనం , కొరటికల్ గ్రామ పాఠశాల అదనపు తరగతి గది , మిని ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా బుధవారం మధ్యాహ్నం 12నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలన్నారు.

పోక్సో కేసు నమోదు.. రిమాండ్‌కు తరలింపు

మోత్కూరు: మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన వల్లమాల వినయ్‌పై పోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని, అతని తల్లిని మంగళవారం రామన్నపేట సీఐ మోతీరామ్ రిమాండ్‌కు తరలించినట్లు మోత్కూరు ఎస్‌ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామానికి చెందిన బాలికపై నిందితుడు వినయ్ 20 రోజుల క్రితం అత్యాచారానికి పాల్పడటంతో పోక్సో కేసు నమోదైనట్లు ఎస్‌ఐ చెప్పారు.

ఇంటిపై దాడి.. కేసు నమోదు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన పెద్దమల్ల అనిత, భాస్కర్ దంపతుల ఇంటి మీద గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు సోమవారం దాడికి యత్నించారు. మంగళవారం అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడికి యత్నించిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమేష్ తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రాజాపేట: రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు బల్ల దామోదర్, ఉపాధ్యక్షుడు ఎం నర్సింహా రెడ్డి, యూనిట్ ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు, యాదగిరి, వంగపల్లి మల్లేశం, పంచ ఉపేందర్‌రెడ్డి, మధుసూదన్, బాల్‌రెడ్డి, బిర్రు సుదర్శన్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి సైన్స్ ఎగ్జిబిట్స్ ఎంపిక

బొమ్మలరామారం: మండల కేంద్రంలోని టీఎస్ మోడల్ స్కూల్ నుంచి రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌కు కెమిస్ట్రీ పీజీటీ కోట నవీన్‌కుమార్ తయారు చేసిన 3డీ మాలిక్యూర్ నమూనా, 8వ తరగతి విద్యార్థి బి. వెంకట ధనుష్‌గౌడ్ టీచర్ దుగ్యాల శివప్రియ సహకారంతో తయారు చేసిన వరదల సమయంలో మ్యాన్ హోల్స్ గుర్తింపు నమూనా ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు సిల్వేరు మహేష్, శీనయ్య, కేదరినాథ్, రజనీ, సంగీత, వినోదరాణి, ప్రజీత రాణి పారిజాత, అన్నపూర్ణ వారిని అభినందించారు.

పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలి

సంస్థాన్ నారాయణపురం: పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యశోద అన్నారు. బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిభాగాంధీ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనత అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు శ్వేత ప్రియాంక, రాణీ, ఎంఎస్ రెడ్డి, సత్యనారాయణ, మనిషా, భార్గవి, వసంత పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలపై అవగాహన

భూదాన్‌పోచంపల్లి : పట్టణ పరిధిలోని కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు మంగళవారం షార్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. అనంతరం జీవన నైపుణ్యాలపై విద్యార్థినులకు పరీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రమీలా, సఖి ప్రతినిధులు లావణ్య, శోభారెడ్డి, స్కూల్ ఎస్‌ఓ ఇందిర, అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ ప్రతినిధి రామ్‌జీ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని పుట్టపాక గ్రామంలో క్రియేటర్ సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యశోద ఆస్పత్రి -మలకపేట సహకారంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామాల భాస్కర్, వైద్యులు కమల్ తేజ్, వెంకట్, ప్రతిభా, సంతోషి, శ్రీధర్, కో-ఆర్డినేటర్ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

డీవీస్ సేవలు అభినందనీయం

చౌటుప్పల్ : విద్యారంగ అభివృద్ధికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ మునగాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆరెగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, దశరథ, వెంకటేశం, శేఖర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, అనిల్‌రెడ్డి, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.

పద్నాలుగేళ్లకు పనులు పూర్తి

- 2009లో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన
- ఎట్టకేలకు పూర్తయిన నిర్మాణం
- నేడు ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించనున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు


ప్రారంభానికి సిద్ధమైన మినీ ఫంక్షన్ హాల్

ఆత్మకూరు(ఎం): ఎన్నో ఎండ్ల ఎదురుచూపుల తర్వాత మండల కేంద్రంలో చేపట్టిన మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. మండల కేంద్రంలో సుమారు రూ.35లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించిన మినీ ఫంక్షన్ హాల్‌ను నేడు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించనున్నారు. మండలం కేంద్రంలో ఇన్నాళ్లు పేద, మధ్య తరగతి ప్రజలు వివాహాది శుభకార్యాలు చేసుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఎట్టకేలకు మినీ ఫంక్షన్ హాల్ నేటినుంచి అందుబాటులోకి వస్తుండడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

2009లో ఫంక్షన్‌హాల్‌కు శంకుస్థాపన

పేద, మధ్య తరగతి ప్రజలు ఫంక్షన్‌ల నిర్వహణ కోసం ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్‌కు లక్షల రూపాయల అద్దెలను చెల్లించలేక ఇబ్బందులు పడుతుండడంతో 2009లో అప్పటి ప్రభుత్వం మండల కేంద్రంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు రూ. 6.50లక్షలు నిధులను మంజూరు చేసింది. దీంతో అప్పటి ఎమ్మెల్యే వి. పురుషోత్తమరెడ్డి 2009లోనే ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కాగా ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 6.50లక్షలు ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు సరిపోకపోవడంతో నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఆ తరువాత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తన నిధుల నుంచి మరో రూ. 5లక్షలు, గ్రామ పంచాయతీ నిధులు రూ. 10లక్షలతో ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు సగానికి పైగా పూర్తయ్యాయి. ప్రస్తుత మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో రూ. 10లక్షలు మంజూరు చేసి ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పూర్తి చేయించారు.

నిరుపేదలకు సౌకర్యంగా..

ప్రయివేట్ ఫంక్షన్ హాళ్లలో అధిక ధరలను చెల్లించి శుభకార్యాలను నిర్వహించుకోలేని నిరు పేదలకు ఉపయోగకరంగా ఉండేందుకు మినీ ఫంక్షన్ హాల్‌ను నిర్మించారు. గ్రామ పంచాయతీ స్థలంతో పాటు ఏనుగు వెంకట్‌రెడ్డి ఇచ్చిన స్థలంలో మినీ ఫంక్షన్ హాల్‌ను నిర్మించారు. స్థానికంగా మినీ ఫంక్షన్‌హాల్ అందుబాటులోకి వస్తే బర్త్‌డే ఫంక్షన్‌లు, నిరుపేదల వివాహాలు సైతం జరుపుకునే విధంగా సకల సౌకర్యాలతో వసతులు కల్పించారు. సుమారు ఒక వెయ్యి మంది కూర్చునే విధంగా విశాలమైన హాల్, స్టోర్ రూంతో పాటు వధూవరుల బంధువుల కోసం ప్రత్యేకంగా వేర్వేరుగా రెండు గదులు, వాష్ ఏరియా ప్రత్యేకంగా నిర్మించారు.

సంతోషంగా ఉంది



మండల కేంద్రంలో మినీ ఫంక్షన్‌హాల్ అందుబాటులోకి రావడం సంతోషంగా ఉంది. ప్రైవేటు ఫంక్షన్ హాళ్లకు అధిక ధరలు చెల్లించలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నిరుపేదలకు ప్రభుత్వం నిర్మించిన మినీ ఫంక్షన్ హాల్ ఎంతో ఉపయోగ పడుతుంది.

– దొంతరబోయిన భాస్కర్, ఆత్మకూరు(ఎం)

సద్వినియోగం చేసుకోవాలి



మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వెనుక భాగంలో సుమారు అర ఎకరంలో మినీ ఫంక్షన్ హాల్‌ను నిర్మించాం. ఫంక్షన్‌హాల్ మెయింటనెన్స్ చార్జీలు చెల్లించి శుభ కార్యాలు చేసుకోవచ్చు. ప్రజలు ఫంక్షన్ హాల్‌ను సద్విని యోగం చేసుకోవాలి.

–జన్నాయకోడె నగేష్, సర్పంచ్, ఆత్మకూరు(ఎం)

శ్వేత పత్రం విడుదల చేయాలి

భువనగిరిటౌన్ : జిల్లాలోని వక్ఫ్ బోర్డు ఆస్తులపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని సీనియర్ న్యాయవాది సామాజిక వేత్త ఎంఏ రహీం అన్నారు. మంగళవారం ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం భువనగిరి పట్టణంలోని దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ భవనంలో చర్చా గోష్ఠి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కోట్లాది రూపాయల విలువగల వక్ఫ్ భూమి ఉందని కానీ అధికారుల నిర్లక్ష్యంతో భూమి అన్యాక్రాంతమైపోతుందన్నారు. జిల్లాలోని వక్ఫ్ భూములపై సర్వే నిర్వహించి వాటికి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాస్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ జహంగీర్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య, పట్టణ మైనార్టీ నాయకుడు ఇక్బాల్ చౌదరి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఇక్బాల్, ఆవాజ్ కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షుడు కొలుపుల వివేక్, లతీఫ్ పాల్గొన్నారు.

ఆలయ కమిటీని రద్దుచేయాలి

భువనగిరి రూరల్ : మండలంలోని నమాత్‌పల్లి గ్రామ బోడగుట్ట లక్ష్మీనర్సింహస్వామి ఆలయ కమిటీని రద్దు చేసి నూతన కమిటీని ఏర్పాటు చేయాలని మంగళవారం సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నమాత్‌పల్లి గ్రామంలో ప్రస్తుత కమిటీ, ఆలయ అధికారులు అవినీతికి పాల్పడుతూ దాతలు చేయాల్సిన పనులకు ఆటంకం కల్పిస్తున్నారన్నారు. కమిటీని రద్దు చేసి ఆలయ పునర్నిర్మాణ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.


ఎస్.చందన

పిల్లని.. ఆడపిల్లని

పాప పుణ్యాలు ఎరుగని
పసికందుని
ప్రేమానురాగాలకై
పరితపించే చిరుదివ్వెని

ఆడపిల్లని అని గ్రహించే
వయసులేని దానిని
సమాజం గుర్తించకుండా
ఎలా ఉండాలో తెలియని దాన్ని

మర్మమెరుగని శిశువుని
నా వాళ్లెవరో నన్ను
వేధించే వారెవరో
తెలియని చిరు ప్రాణాన్ని

కడుపులో పడ్డాక
ఒక బాధని
భూమిపైకి వచ్చాక
ఒక భారాన్ని అని
కన్నవాళ్లే భావిస్తున్న బాధ్యతను

నా శరీర అవయవాలపై
అవగాహన కలిగేలోగానే
నా శరీరంతో ఆనందం అందుకోవాలని
కోరేవారిని గ్రహించలేని ఓ బొమ్మని

బాధ తప్ప భాష రాని
ఓ మూగదాన్ని
సమాజమా నన్ను రక్షించు
నేను భారంమోసే దాన్నేగానీ ఎవరికీ
భారం కాను

ఓ ఆడపిల్ల చదువు
కుటుంబానికి వెలుగు అని నిరూపించనీ
నన్ను నేను నిరూపించుకోనీ
నన్ను నన్నుగా ఎదగనీ
మీ అందరి ప్రేమానురాగాలకు
చిరునామని కాని

ఎస్.చందన, ఎంఏ, ఎల్ఎల్ఎం
జూనియర్ సివిల్ జడ్జీ, రామన్నపేట

జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా..

భువనగిరి పట్టణ ప్రజల ఆత్మగౌరవం నెగ్గింది

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణ ప్రజల ఆత్మగౌరవం నెగ్గిందని భువనగిరి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లో ర్ లీడర్ ప్రమోద్ కుమార్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్, వైస్ చైర్మన్‌లపై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గిన అనంతరం ఆయన మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా భువనగిరి పట్టణం అనేక విధాలుగా నష్టపోయిందన్నారు. 31 మంది కౌన్సిలర్లకు ఒక్కరో ఇద్దరో కూడా కౌన్సిలర్లుగా ఉన్నామన్న తృప్తి లేకుండా పోయిందన్నారు. నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక కూడా ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండే విధంగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నర్సింహా, శ్రీవాణి, నజీమా ఉన్నారు.

బీఆర్‌ఎస్‌దే విజయం

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో చివరికి బీఆర్ఎస్సే విజయం సాధిస్తుందని బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ ఖాజాఅజీమోద్దీన్ అన్నారు. మంగళవారం ఆవిశ్వాస తీర్మానం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలందరి సహకారంతో పట్టణం అభివృద్ధి చేస్తామన్నారు. నూతన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కైవలం చేసుకుటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు గోమారి సుధాకర్‌రెడ్డి, లక్ష్మి పాల్గొన్నారు.

భావి భారత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

భువనగిరి : ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధన చేసి బావి భారత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని డీఈఓనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నూతన డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి, పరిపూరచారి, వెంకట్‌రెడ్డి, లింగయ్య, కృష్ణభగవత్ ఉన్నారు.

నేతాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి

రామన్నపేట : నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను యువకులు ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం సుభాష్‌చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కక్కిరేణిలో స్థానిక యువకులు నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కట్కూరి భిక్షపతి,వేముల సైదులు ఏలూరి రవి, శుభకోటి శశికృష్ణచారి, యాదాసు లక్ష్మన్, కర్నాటి నరేష్, గౌరిగె క్రిష్ణ, అంజయ్య, యాదగిరి, వెంకటేష్, శివకుమార్, సత్యనారాయణ, నరేష్, నవీన్, సుధాకర్, అనిల్, విష్ణు, భరత్, చంద్ర, నరసింహ,భిక్షం పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో ప్రభు త్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కేంద్రంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుభాష్‌చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, మర్రి రాము పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు దేప శ్యాంసుందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పబ్బు రాజుగౌడ్, నాయకులు అత్తాపురం భూపాల్‌రెడ్డి, మునుకుంట్ల నర్సింహగౌడ్, మల్కాజిగిరి బాబు, ముత్యాలు, రఘుపతి, మహేష్, నాగేష్, ఎర్రయ్య పాల్గొన్నారు.


చౌటుప్పల్ : దండుమల్కాపురంలో నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న యువకులు


మోత్కూరు : నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు


రామన్నపేట : నేతాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


భూదాన్‌పోచంపల్లి : నేతాజీ విగ్రహం వద్ద కేక్‌కట్ చేస్తున్న యువజన సంఘం నాయకులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మంగళవారం నేతాజీ యువజన సంఘం, శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, యువజన సంఘాల అధ్యక్షుడు శ్యంతన్‌రాజు, మల్లేశం, ఎలిమినేటి మురళీకృష్ణ, మజ్జిగ నరేష్, యాస లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు వంగూరి కృష్ణ, సార బాలయ్యగౌడ్, రమేశ్‌గౌడ్, లింగం, వెంకటేశం, తడక గౌరీశంకర్, సురేశ్, కరుణాకర్ రెడ్డి, డబ్బీకార్ సాహేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట: మండల కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ శ్రీ సరస్వతి కళాశాల ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్,కార్యక్రమంలో బెడిదె కృష్ణ, దిడ్డి నర్సింహులు, నర్సిశెట్టి కనకయ్య, చంద్రమౌళి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

అస్సాం సీఎం దిష్టిబొమ్మ దహనం

ఆలేరురూరల్ : అస్సాం రాష్ట్రంలోని సునీత్‌పూర్ జిల్లాలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రపై జరిగిన దాడిని నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వేగేటు వద్ద అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్, పల్లె సంతోష్, కర్రె అజయ్, శివశంకర్, రమేష్, విక్రం, ఇమ్రాన్ ఖాన్, భాస్కర్, కృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

వార్షికోత్సవాలు ప్రారంభం

రామన్నపేట : మండలకేంద్రంలో శ్రీ భ్రమరాంభిక సమేత మల్లికార్జునస్వామి దేవాలయ పంచమ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా మంగళవారం గణపతి, గౌరీ పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మఠం శశిధర్, బెక్కం నిఖిల్ పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్

భూదాన్‌పోచంపల్లి : చేనేత కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, పోచంపల్లి పద్మశాలీ చేనేత చీరల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు రుద్ర శ్రీశైలం అన్నారు. మంగళవారం పోచంపల్లి పద్మశాలీ చేనేత చీరల ఉత్పత్తిదారుల సంఘం వార్షికోత్సవ సమావేశాన్ని రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లోని మెట్టు మైసమ్మ దేవాలయం ఆవరణలో నిర్వహించారు. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా రాపోలు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా పాలాది యాదగిరి, ఏలే పాండు, సహాయకార్యదర్శిగా ఆడెపు ఆంజనేయులు, కోశాధికారిగా కుడికాల బలరాంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీత శ్రీరాములు, తడక వెంకటేశం, తడక రమేశ్, కర్నాటి ధనుంజయ్య, బడుగు దానయ్య, అంకం మురళి, ఎన్నం శివకుమార్, చండీకేశ్వర్, సుదర్శన్, వెంకటబాలసుబ్రమణ్యం, సూరెపల్లి రవీందర్, భోగ విష్ణు, యాదగిరి, వెంకటేశం, చెన్నకేశవులు, శశికళ, యుగేందర్, రమేశ్, పాలాది యాదగిరి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

క్యాంపునకు తరలిన కౌన్సిలర్లు

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపల్ చైర్మన్‌పై ఈ నెల 27న అవిశ్వాసం సమావేశం నిర్వహించేందుకు అధికారులు నోటీసులు జారీ చేశారు. మున్సిపాలిటీలో 12 మంది కౌన్సిలర్లు ఉండగా ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్యపై ఈనెల 8న కలెక్టర్ హనుమంతు కె జెండగెకు కౌన్సిలర్లు తీర్మాన పత్రాలను అందజేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఇండిపెండెంట్ కౌన్సిలర్లు మొత్తం 8మంది సంతకాలు చేశారు. శంకరయ్య వైపు నలుగురు కౌన్సిలర్లు ఉన్నారు. అయితే ప్రస్తుతం వారితో క్యాంపులో ఉన్న వస్పరి శంకరయ్య... అవిశ్వాసం నోటీసుపై సంతకాలు చేసిన ఇద్దరితో సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది. దీంతో చైర్మన్‌కు మద్దతుగా నిలిచే కౌన్సిలర్ల సంఖ్య పెరిగింది.

మున్సిపాలిటీల అభివృద్ధికి కృషిచేస్తా


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, పక్కన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధ

యాదగిరిగుట్ట రూరల్: ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీల్లో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. ఎన్నికల ముందు కోట్లు రూపాయల నిధులు ఇస్తున్నట్లు పేపర్ల పైన అనుమతులు ఇచ్చి వాటిని గాలికి వదిలేశారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధ, కౌన్సిలర్ మల్లేష్, మున్సిపల్ కమిషనర్లు అజయ్, చక్రపాణి, ఏఈలు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

తుర్కపల్లి: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని రాంపూర్, చిన్నలక్ష్మాపూర్ పరిధిలోని పాట్టిమర్రి గ్రామాల్లో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో శంకర్‌నాయక్, శంకర్‌నాయక్, ఎంపీటీసీ మోహన్ బాబునాయక్, సంతోషాభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఘనంగా బాల్‌థాక్రే జయంతి

భువనగిరి : పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ చౌరాస్తా వద్ద శివసేన పార్టీ వ్యవస్థాపకుడు బాల్‌థాక్రే జయంతిని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్, బాలమల్లేష్, పవన్ కళ్యాణ్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామంలో 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం మంగళవారం తహసీల్దార్ రాంప్రసాద్, ట్రాన్స్‌కో ఏఈ హుస్సేన్, సర్పంచ్ దండబోయిన మల్లేష్, అఖిలపక్షం నాయకులు స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సుమన్, లైన్‌మెన్ బాలెంల దుర్గయ్య, ఉప సర్పంచ్ కృష్ణ పాల్గొన్నారు.

హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలి

చౌటుప్పల్ : హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. పట్టణకేంద్రంలో మంగళవారం జరిగిన సీఐటీయూ జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎండీ.పాషా, మాంద్ర శ్రీను, నందీశ్వర్, బత్తుల దాసు, దేవయ్య, పాపయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

వలిగొండ: మండలంలోని నాగారం సమీపంలో మూసీ పరీవాహక ప్రాంతం నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు వలిగొండకు చెందిన శివరాత్రి సారయ్య, బొలుగుల నర్సింహకు చెందిన రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్‌ఐ ప్రభాకర్ తెలిపారు.

చెక్కు అందజేత

ఆత్మకూరు(ఎం): ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ సీనీయర్ నాయకుడు కొమ్మరాజుల యాదయ్య మృతి చెందాడు ఆయనకు బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, బీసు ధనలక్ష్మి, కోరె వెంకన్న పాల్గొన్నారు.

డీఎల్‌పీఓకు ఫిర్యాదు

గుండాల : మండల కేంద్రంలో రోడ్డును ఆక్రమించి వెల్డింగ్ షాపు ఏర్పాటు చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు గ్రామస్తులు మంగళవారం డీఎల్‌పీఓ కె.యాదగిరికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో అన్నెపర్తి మల్లయ్య, శ్రీప తి వరమ్మ, యాదగిరి, లింగయ్య పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

ఆత్మకూరు(ఎం): జాతీయ పుడమి సేవా రత్న అవార్డు గ్రహీత, స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేష్‌ను మంగళవారం నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు శ్యంతన్‌రాజు, ఎలిమినేటి మురళికృష్ణ, లక్ష్మారెడ్డి, దొంతరబోయిన భాస్కర్, పోతగాని మల్లేశం గౌడ్ మురళీకృష్ణ, రాంబాబు, కాశీనాథ్, యాస సుభాష్‌రెడ్డి, లోడి క్రాంతి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

ఆత్మకూరు(ఎం): మండలపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎండ నిరంజన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

సంస్థాన్ నారాయణపురం: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి అన్నారు. మండలంలోని జనగాం గ్రామంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం మురళీధర్‌రెడ్డి, వీరమళ్ల వెంకటేశం, జైపాల్‌రెడ్డి, రాములమ్మ పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలని వినతి

గుండాల : మండలంలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు మంగళవారం తహసీల్దార్ జలకుమారికి వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖాన అభివృద్ధికి విరాళం

వలిగొండ : మండలంలోని పులిగిల్ల గ్రామంలోని పల్లె దవాఖాన అభివృద్ధికి గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు కొలను కమలాకర్ జ్యోతి రెడ్డిలు సమకూర్చిన రూ. 50 వేలు ఆయన తల్లిదండ్రులు కొలను అమృతలక్ష్మారెడ్డిలు మంగళవారం వైద్యాధికారి సుమన్ కళ్యాణ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి రాం రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే బీఆర్ఎస్‌కేవీ ధ్యేయం


మాట్లాడుతున్న గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్: కార్మికుల సంక్షేమమే బీఆర్ఎస్‌కేవీ ధ్యేయమని డీసీసీబీ చైర్మన్, పీఈఎల్ బీఆర్ఎస్‌కేవీ అధ్యక్షుడు గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో జరిగిన పెద్దకందుకూరు గ్రామ ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీ యూనియన్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల హక్కులను కాపాడేందుకు బీఆర్ఎస్‌కేవీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నికున్నారు. జనరల్ సెక్రటరీగా బరిగె నర్సింహులు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వంచ రాంచంద్రారెడ్డి, కోశాధికారి గవ్వల శ్రీనివాస్, గౌరవ ఉపాధ్యక్షులుగా ఎలక్షన్ రెడ్డి, ఆదాము, రమేష్, చంద్రయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా ఎల్లగౌడ్, పాపయ్య, లక్ష్మీనర్సయ్య, వెంకట రమణ, డిప్యూటీ జనరల్‌సెక్రటరీగా వెంకటేశ్వర్లు, బాలరాజు, సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీనివాస్, భాస్కర్ స్టాఫ్ రిప్రజెంటిటివ్‌గా శ్రీశైలం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

కళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలి

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ కళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్, కార్యదర్శి వనం రాజులు డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల వసతి గృహం ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులకు ఎంతో సౌకర్యం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సంఘం నాయకులు నిఖిల్, చైతన్య, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేయొద్దు

భువనగిరి : కళాశాలల యజమానులు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయొద్దని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగోర్ల మోదిరాందేవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు ఇంటర్ కళాశాలల విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పరీక్షల సమయాల్లో విద్యార్థులను ఫీజుల పేరుతో వేధిస్తే ఆయా పాఠశాలలు, కళాశాల యాజమానులపై అధికారులు చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. ఎప్పటికప్పుడు అధికారులు కళాశాలలు, పాఠశాలలను పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, వాసుదేవ్, వెంకటేష్, సుమలత, రామదేవి తదితరులు పాల్గొన్నారు.